## గురుకుల సీటు సాధించిన విద్యార్థినులకు సర్పంచ్ సన్మానం



**యాదాద్రి భువనగిరి,మార్చ్ 25(వార్త సంధ్య) :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వంగాల గ్రామానికి చెందిన విద్యార్థినులు చిప్పలపల్లి మోక్ష మరియు ఏక్ష అదే గ్రామంలోని ఎంపీఎస్ స్కూల్ లో చదువుతున్నారు , వారిద్దరూ తెలంగాణ గురుకుల పాఠశాల 5వ తరగతి ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులై సీటు సాధించారు, ఈ సందర్భంగా పాఠశాలలో సీఆర్ పీ దేవనబోయిన లింగయ్య అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమంలో విద్యార్థినులు ఇద్దరినీ గ్రామ సర్పంచ్ చిప్పలపల్లి యాదమ్మ అభినందిస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య లభిస్తుంది అనడానికి నిదర్శనం ఈ ఇద్దరు విద్యార్థులు సాధించిన గురుకుల సీట్లే అని తెలిపారు, పాఠశాల హెడ్ మాస్టరు కే.మౌనిక ను మరియు విద్యార్థినులు తల్లిదండ్రులను అభినందించారు, సీఆర్పీదేవనబోయిన లింగయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను గ్రామంలోని పాఠశాలలకు పంపాలని , ఎందరో విద్యా కుసుమాలు ప్రభుత్వ పాఠశాలలలోనే వికసించాయి అని తెలిపారు , ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సెక్రటరీ అనిత, ఉప సర్పంచ్ నాగరాజు, వార్డు మెంబర్ సోమనరసయ్య, ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ జానీబేగం, గ్రామ పెద్దలు చిప్పలపల్లి నరసింహ ,సోమన్న, లింగమల్లు, స్వామీ,రవిశంకర్, శ్రావణి, నిర్మల మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యారంగ సమస్యల పరిష్కారం కోరితే అక్రమ అరెస్టులా?

**అర్ధరాత్రి అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం**

**ప్రజాపాలనలో విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటు**

**విద్యార్థి ఉద్యమకారులను బేషరతుగా విడుదల చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్**



**కొత్తగూడెం కార్పొరేషన్, మార్చి 24 (వార్త సంధ్య) :** అర్ధరాత్రి అక్రమ అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని, ప్రజాపాలనలో ప్రజాస్వామ్యం కూనీ అవుతోందని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్ మండిపడ్డారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ 'చలో అసెంబ్లీ' పిలుపునిచ్చిన నేపథ్యంలో, విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం సగం పాలనా పూర్తిచేసుకుంటున్నప్పటికీ హామీలు ఆచరణకు నోచుకోవడం లేదని, ఫీజు రియంబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ బకాయిలు విడుదల చేయడం లేదని విమర్శించారు. సంక్షేమ హాస్టళ్ల డైట్, కాస్మోటిక్ చార్జీలు ఆరు నెలలకోసారి వస్తే విద్యార్థులు ఎలా చదువుకుంటారని ఆయన ప్రశ్నించారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ప్రకటన తప్ప క్షేత్రస్థాయిలో పని జరగడం లేదని, శిథిలావస్థలో ఉన్న హాస్టళ్లకు సొంత భవనాలు ఏవని నిలదీశారు. కేవలం 40 కోట్లతో కాకతీయ యూనివర్సిటీ ఎలా ముందుకు సాగుతుందని, ప్రైవేట్ ఫీజుల నియంత్రణ చట్టం ఎక్కడ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖకు ప్రత్యేకంగా మంత్రిని కేటాయించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని, రాష్ట్రంలో విద్య తెలిసిన మంత్రి లేరా అని దుయ్యబట్టారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, రేవంత్ రెడ్డి తీరుకు విద్యార్థులు భవిష్యత్తులో రిటర్న్ గిఫ్ట్ ఇస్తారని హెచ్చరించారు. తక్షణమే విద్యార్థి నాయకులను విడుదల చేసి, విద్యా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## తిరువూరు ఆర్.డి.ఓ. మరియు ఎం.ఆర్.ఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్.ఐ. వై.వి.శాతకర్ణి.





**తిరువూరు, మార్చి 25 (వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు నియోజకవర్గం :** తిరువూరు ఆర్.డి.ఓ. గా నూతనంగా నియమితులైన ఏ.కుమార్ మరియు తిరువూరు ఎం.ఆర్.ఓ. గా నుతనశీగా బాధ్యతలు స్వీకరించిన పి.వైకుంఠరావు ను మర్యాదపూర్వకంగా కలిసారు తిరువూరుఎస్.ఐ. వై.వి.శాతకర్ణి.ఈ సందర్భశీగా శాంతి భద్రతల పరిరక్షణలో మరియు రోడ్డు భద్రత విషయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారుల పరిపూర్ణ సహకారాన్ని అర్థించానని ఎస్.ఐ. శాతకర్ణి తెలిపారు.

## కోతులు, కుక్కల బెడదను అరి కట్టాలి.



**తిరువూరు,మార్చి25(వార్త సంధ్య):-ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం. :** తిరువూరు పట్టణంలో పలు ప్రాంతాల్లో కోతులు మరియు కుక్కల బెడద రోజు రోజుకు తీవ్రతరం అవుతుందని, ఫలితంగా వృద్ధులు, చిన్న పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, కుక్కలు సంచారం ఎక్కువ అవడం వల్ల రాత్రి వేళల్లో బయటకు రావాలంటే భయ పడే పరిస్థితులు ఉన్నాయని, వీటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సోషల్ యాక్టివిస్ట్ యం. రాం ప్రదీప్ బుధవారం ఆర్ డి ఓ కార్యాలయంలో ఆర్ డి. ఓ ఏ. కుమార్ను కలసి కోరారు. నూతనంగా ఆర్.డి.ఓ. గా బాధ్యతలు చేపట్టిన ఆయనను రాంప్రదీప్ శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## పెట్రోల్ కొరత లేదు, సోషల్ మీడియాలో వచ్చే కల్పిత వార్తలు నిజం కాదు.



**తిరువూరు మార్చి 25(వార్త సంధ్య):-ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం :** పెట్రోల్ కొరత లేదని,సోషల్ మీడియాలో వచ్చే కల్పిత వార్తలు నమ్మవద్దని తిరువూరు పట్టణంలోని పెంట్రోల్ బంక్ డీలర్లు స్పష్టం చేశారు. పెట్రోల్ దొరకటం లేదని వాహనదారులు బయటపడి బంక్ ల వద్ద క్యూకట్టడంతో డీలర్లు ఈ ప్రకటన చేస్తున్నారు. అన్ని బంక్ లలో పెంట్రోల్ పుష్క లంగా ఉందని, ఆందోళన చెందవద్దని తెలిపారు.



# కొత్తగూడెం రైల్వే స్టేషన్‌పై డిఆర్ఎం దృష్టి

**అభివృద్ధి పనులపై ఆగ్రహం**

**వేగవంతం చేయాలని ఆదేశాలు**

**సౌత్ సెంట్రల్ రైల్వే డివిజన్ డిఆర్ఎం గోపాలకృష్ణయ్య**

**భద్రాద్రి జిల్లా బ్యూరో, మార్చి 25 (వార్త సంధ్య) :** కొత్తగూడెం రైల్వే స్టేషన్‌పై డిఆర్ఎం దృష్టి సారించారు సౌత్ సెంట్రల్ రైల్వే డివిజన్ డిఆర్ఎం గోపాలకృష్ణయ్య, ఏఆర్ఎం సిఫాలి, సికింద్రాబాద్ డివిజన్ అధికారులతో కలిసి కొత్తగూడెం రైల్వే స్టేషన్‌ను సందర్శించి అభివృద్ధి పనులను బుధవారం నాడు సమీక్షించారు. పనులు నత్తనడకన సాగుతున్నాయని గమనించిన డిఆర్ఎం కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం వారిని డిఆర్‌యుసిసి సభ్యుడు వై శ్రీనివాసరెడ్డి కలిశారు.. వారు మాట్లాడుతూ తిరుపతి -- షిరిడీకి ప్రత్యేక రైళ్లు కావాలి అని డిఆర్ఎం, ఏఆర్ఎంలను కలిసి పలు కీలక డిమాండ్లు చేసి వినతి పత్రం సమర్పించారు. భద్రాచలం రోడ్ ప్రాంతం నుండి తిరుపతి, షిరిడీకి ప్రత్యేక రైళ్లు నడపాలని, గతంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు.





ప్రయాణికుల ఇబ్బందులపై ఆందోళన కాజీపేట -- డోర్నకల్ -- మణుగూరు ప్యాసింజర్ రైలు, బెల్గావి ఎక్స్‌ప్రెస్ రైళ్లను తిరిగి ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఈ రైళ్లు రద్దు కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రయాణికులకు పూర్తి సౌకర్యాలు కల్పించాలి అని స్టేషన్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి. కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు ఆలస్యమవుతున్నాయని, దీని వల్ల ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తక్షణమే పనులు పూర్తి చేసి అన్ని వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఎం సిపాలి, ఏరియా ఆఫీసర్ రాజేంద్రప్రసాద్, రైల్వే ఇన్స్పెక్టర్ పాషా, స్టేషన్ మేనేజర్ విశ్వనాథ్, సీఐ కృష్ణ, ఎస్సై సాయి తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్,డీజిల్ తో పాటు కొరత లేదు

**రాష్ట్రంలో సరిపడా ఇంధన నిలువలు**

**ఏ ఒక్కరూ గందరగోళంలో పడకండి**

**వదంతులతో ఆందోళన చెందకండి**

**-రాష్ట్ర ప్రజలకు మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉద్బోధ**



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) మార్చి 25 :** రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్,ఎల్.పి.జి కొరత ఉత్పన్నమయ్యే ప్రసక్తేలేదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రధానంగా హైదరాబాద్ లో డీజిల్,పెట్రోల్ బంక్ ల వద్ద పెద్ద ఎత్తున ఉన్న క్యూలను చూసి పెట్రోల్,డీజిల్,ఎల్.పి.జి కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇంధన వనరులతో పాటు ఎల్.పి.జి కొరత అంటూ వస్తున్న వదంతులతో ప్రజాలేవరు గందరగోళంలో పడొద్దని ఆయన ఉద్బోధించారు. ఈ మేరకు రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తో కలసి ఆయన మీడియాతో ముచ్చటించారు. రానున్న మూడు నెలలకు సరిపడా నిల్వలు ఉన్నాయని జరుగుతున్న వదంతులతో ఏ ఒక్కరూ అయోమయంలో పడొద్దని ఆయన ఉద్బోధించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్,భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ తో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీలు ఇంధన సరఫరాలను గణనీయంగా పెంచాయని ఆయన పేర్కొన్నారు. డిమాండ్ నీ మించి సరఫరా కొనసాగుతోందని,ఈ రోజు 17,246 కిలో లీటర్ల డిమాండ్ ఉండగా 17,898 కిలోలీటర్ల సరఫరా జరగడమే ఇందుకు నిదర్శనమన్నారు.అంటే 652 కిలో లీటర్ల అదనపు నిల్వ మిగిలిందన్నారు. దీనికి తోడు అదనంగా 16,000 కిలోలీటర్ల ఇంధనం నిల్వ ఉంచడంతో పాటు 1200 అదనపు ట్యాంకర్లను వినియోగిస్తున్నామని ఆయన తెలిపారు. వినియోగదారులు గందరగోళంలో పడి పెద్ద ఎత్తున కొనుగోళ్లు చేయడంతొ రోజు వారి డిమాండ్ ఒక్కసారిగా 25% పెరిగినా రోజువారీ సరఫరాలో సగటున పోల్చిచూసినపుడు కుడా ఎక్కడా అంతరాయం కలుగ కుండా అదనంగా 22% అందుబాటులో ఇంధన వనరులు నిల్వలు ఉన్నాయని ఆయన తెలిపారు. అయితే కొన్ని పెట్రోలు బంక్ లకు నిర్ణిత సమయానికి ట్యాంకర్లు చెరుకోక పోవడంతో ఆయా బంక్ లలో నో-స్టాక్ బోర్డులు వెలుస్తున్నాయన్నారు.వాస్తవంగా మాత్రం ఎంత మాత్రం కొరత లేదని ఆయన పునరుద్ఘాటించారు. అయితే అదే సమయంలో షికార్లు చేస్తున్న పుకార్లను నమ్మి వినియోగదారులు కంటైనర్లలో,డబ్బాలలో పెట్రోల్, డీజిల్ ని తీసుకెళ్లడం పూర్తిగా చట్టవ్యతిరేకమైన చర్య అని అంతకుమించి ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. పెట్రోలియం నిలువలు రానున్న 65 రోజులకు సరిపడా ఉన్నాయని,సరఫరాలో ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకుండా ఉండేలా నిరంతరం కొనసాగేందుకు వీలుగా ఓ జి సి లైన్ ను విస్తరించినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్ర రాజధానిలో 596 పెట్రోల్ బంక్ లు నిరంతరాయంగా పని చేస్తున్నాయని,హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలో ఎక్కడ కుడా కొరత లేదని,అహ్మదాబాద్, సూరత్,బెంగుళూరు,ధారవాడ ,బెల్గాం వంటి నగరాలలో కూడ ఇదే పరిస్థితి ఉత్పన్నమయ్యాయన్నారు. ఎల్.పి.జి విషయంలో ఎటువంటి కొరత లేదని,కాకపోతే కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో కొంతమేర సమస్య ఉన్నట్లు గుర్తించమన్నారు. ఇదే సందర్భంలో అక్రమంగా వినియోగిస్తున్న 2,952 కమర్షియల్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. పెట్రోల్,డీజిల్ గృహ వినియోగదారులకు అవసరమైన ఎల్.పి.జి సమృద్ధిగా అందుబాటులో ఉందని,ప్రజలేవరు అయోమయానికి గురి కావొద్దని,వదంతులను ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మొద్దని రాష్ట్ర ప్రజలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.




## ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియం ను పరిశీలించిన శాప్ డీ.ఈ. అనిల్....



**తిరువూరు, మార్చి 25 (వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం :** తిరువూరు లో గల ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలోని ఇటీవల కాలంలో షటిల్ కోర్టు కుంగి పోయింది,దీంతో క్రీడాకారులు ఇబ్బంది పడ్డారు.తెదేపా నేతలు దుక్కిపాటి కాళీ వర ప్రసాద్,యంద్రాతి కిరణ్ ,దొబ్బల సందీప్ శాప్ ఛైర్మన్ కలిసి మరమ్మతులు చేయించాలని కోరారు.ఈ సందర్భంగా ఛైర్మన్ డీ.ఈ. అనిల్ షటిల్ కోర్టును పరిశీలించి వారం రోజుల్లో పనులు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమం లో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్,టి.డి.పి. నేతలు కిలారు శివరామకృష్ణ,కందిమళ్ళ శేషగిరిరావు,మాజీ కౌన్సిలర్ నాళ్ళా సురేంద్ర ,దేవస్థానాల ఛైర్మన్లు జంగాల మురళి, పర్వతం శ్రీనివాసరావు ,తెలుగు యువత నాయకులు కలిశెట్టి రాంబాబు, షేక్ హుస్సేన్ ,కందిమళ్ళ సాయి సుమిత్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం శ్రీ సీతారాముల వారి పేరును కొందరు తప్పుగా ప్రచారం చేస్తున్న నేపథ్యంలో, అలాంటి వాదనలు భక్తులు ప్రజలు నమ్మవద్దని ప్రముఖ అడ్వకేట్, హిందూ సమాజం సీనియర్ నేత నరసింహారావు స్పష్టం చేశారు.




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య ) మార్చి 25 :** బుధవారం హైకోర్టు ప్రాంగణం వద్ద మీడియాతో మాట్లాడిన ఆయన, భద్రాచలం శ్రీ సీతారాముల కళ్యాణం అనేది శతాబ్దాలుగా కొనసాగుతున్న పవిత్ర సంప్రదాయం అని, దీనికి వేరే పేర్లు లేవని పేర్కొన్నారు. శ్రీరామచంద్ర ప్రభువు హిందువుల ఆరాధ్య దైవమని, సీతారాములు మానవ రూపంలో అవతరించిన దివ్యమూర్తులుగా భక్తులు భావించి పూజిస్తారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో వారి పేర్లను మార్చడం లేదా తప్పుదోవ పట్టించే విధంగా వ్యాఖ్యలు చేయడం భక్తుల మనోభావాలను దెబ్బతీసే చర్యగా ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల కొందరు వ్యక్తులు, ముఖ్యంగా చిన్న జీయర్ స్వామి చేసిన వ్యాఖ్యలు హిందూ మతాన్ని కించపరిచేలా ఉన్నాయని ఆయన విమర్శించారు. హిందూ సంప్రదాయాలు, విశ్వాసాలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన సూచించారు. అలాగే, సీతారాముల వారి గోత్రం, సంప్రదాయాలను తప్పుగా వివరించడం సరైంది కాదని, గత జన్మల పేర్లను ప్రస్తుత జన్మలో ఉపయోగించడం అనేది సాంప్రదాయానికి విరుద్ధమని ఆయన అన్నారు. ఇలాంటి విషయాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, హిందూ మతాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విషయంపై సీనియర్ అడ్వకేట్ డి.వి. సీతారామమూర్తి , కట్లూరి పవన్ కుమార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. బుధవారం విచారణలో, 12వ కోర్టు న్యాయమూర్తి పాత పేర్లను కొనసాగించాలని సూచిస్తూ, తక్షణ ఆదేశాలు ఇవ్వవద్దని తెలిపారు. ప్రభుత్వం తరఫు న్యాయవాది, శ్రీరాములను వివిధ పేర్లతో పిలవవచ్చని వాదించగా, దీనిపై భక్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశంపై కోర్టు తీర్పు అనుకూలంగా రావడం హిందూ సమాజానికి గర్వకారణమని నరసింహారావు పేర్కొన్నారు. భక్తుల విశ్వాసాలను కాపాడటం అందరి బాధ్యతగా ఆయన గుర్తుచేశారు.

## టేక్రియల్‌లో మృతుడి కుటుంబానికి సహాయం అందించిన శ్రీమాత సేవ చారిటబుల్ సంస్థ



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 25(వార్త సంధ్య ) :** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డ్ టేక్రియల్ గ్రామంలో మృతిచెందిన పెంకుల బాబు కుటుంబాన్ని శ్రీమాత సేవ చారిటబుల్ సంస్థ సభ్యులు పరామర్శించారు. సభ్యులు సాయిరాం, నారాయణరావు, గంగాధర్, చక్రధర్ రావు, 13వ వార్డ్ కౌన్సిలర్ చిట్టీబాబు, గోపాల్ రావు, రాజు నరసింహులు, టీచర్ రాజు తదితరులు కలిసి బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు రూ.6,300 నగదు సహాయం మరియు 50 కిలోల బియ్యం అందజేశారు. భవిష్యత్తులో కూడా తమ సంస్థ తరఫున అండగా ఉంటామని తెలిపారు. ఈ సహాయానికి కృతజ్ఞతగా కుటుంబ సభ్యులు మరియు గ్రామ పెద్దలు సంస్థ వ్యవస్థాపకులు శ్రీకాంత్ దత్త మరియు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్‌కు సన్మానం



**దుబ్బాకప్రతినిధి మార్చి 25(వార్త సంధ్య ):** దుబ్బాక మున్సిపాలిటీ లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీరామ్ సంగీత రవీందర్‌ను రజక సంఘం నూతన పాలకవర్గం ఘనంగా సన్మానించింది. బుధవారం దుబ్బాకలో జరిగిన సమావేశంలో వైస్ చైర్ పర్సన్ ఆస సులోచన స్వామి, 17వ వార్డు కౌన్సిలర్ చాంద్ మియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రజక సంఘం సభ్యులు తమ సమస్యలను చైర్ పర్సన్ దృష్టికి తీసుకువెళ్లారు. సంఘం అభివృద్ధి విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన చైర్ పర్సన్ శ్రీరామ్ సంగీత రవీందర్, సమస్యలను మున్సిపల్ పాలకవర్గంతో చర్చించి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రజకుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం రజక సంఘం సభ్యులు చైర్ పర్సన్ మరియు ఇతర నాయకులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు కంచర్ల స్వామి, ఉపాధ్యక్షుడు కారంకంటి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కంచర్ల శివకుమార్, క్యాషియర్లు కంచర్ల ప్రవీణ్, కారంకంటి రాజు, ప్రచార కార్యదర్శి కంచర్ల నాగరాజు, సభ్యులు వేణు, బాలకృష్ణ, హరి ప్రశాంత్, శ్రీధర్, రవి తదితరులు పాల్గొన్నారు.

